# ని రా శ

"భగ్నజీవి"

●

ప్రేమతరంగంలో మునిగి తేలుతూ,

ప్రేమపాయసం కడుపార తాగుతూ,

ప్రేమ మహోజ్వాలలు మిన్ను తాకుతూ,

ఉంటే...

వేరే సముద్రం,

వేరే క్షీరాన్నం,

వేరే మంటలు,

మన...

వెంకట్రావుకి అవసరంలేనట్టుగా అగుబడుతూంది.

ఎంత విచిత్రం...ప్రేమ!......

ఆకలి పుట్టించదు...సరికదా

మరొకవిషయం చూడనివ్వదు,

అంతేకాదు...

తనతోనే పగలనక, రాత్రనక సహాధ్యాయిగా వుండాలని పీక్కుపోతూంది!!!

పాపం! పిచ్చివాడుకాకపోతే ఆవెంకట్రావు...!

అమానుషమైన ప్రేమతో,

కండ్లకగుపించనావ్యక్తితో...స్నేహం యేమిటిచెప్పండి...?

అదో ..?

ఇంతస్నేహం కోరుతూ తిరుగ తన మిత్రుణ్ణి అధోగతిలో...లేక...

ఔన్నత్యానికో

తీసుకుపోతుందని అందఱికి తెలుసు, ...ముఖ్యంగా ప్రేమప్రియులకి.

ఈ నూతన అమానుషవ్యక్తిని వెంకట్రావు ధరించి యెన్నాళ్లో కాలేదు.

నిన్నకాక మొన్న లలిత వొచ్చింది మొదలు ఈవెఱ్ఱి ఈతన్ని తుమ్మబంకలా... కాదు, కాదు—service బంకలా...అబ్బే! అదికూడా కాదు...

ఇంకేమిటీ?...అంటే...

నాకు చెప్పడానికిసిగ్గేస్తోంది. గ్రహించేరనుకుంటాను. అయ్యో! మీరు గ్రహించకపోవడమా...! అంటుకుంది.

ఆమె rosy cheeks, పూగీబంతులు ....యిది అది అనకుండా సున్నితమైన నరి క్రొత్త సర్వఅవయాలు అతన్ని attract చేసాయి....చేస్తున్నాయి...చేయబోతాయని కూడా నా ధృడనమ్మకం.

ఈతనిహృదయాన్ని దొంగలించేసింది ఆమె యెక్కడదాచిందో...?

అప్పుడే ఐదురోజులైంది లలితవొచ్చి. లలితహృదయం యెటువంటిదో అని భయపడుతూన్నాడు ..మన HERO

కాలచక్రం అలాగ్రురున తిరిగిపోతూంది. పట్టరాన్ని ధైర్యం, అపరిమితసాహసం, అతన్లో వుద్భవించేయి.

"వెళ్ళి directగా అడిగేద్దునా?" అని పించేది ఒకొక్కప్పుడు మన రావుకి. కాని యేం జరిగింది......?

'ఏమైతేఏంది' అని లలితకు address చేస్తూ ....ఒక వుత్తరం వ్రాసేడు. అది......

ప్రియమైన లలితకి,

"నువ్వు నాకన్దోయి ముంగట పడిన్దగ్గర్నుంచీ నాహృదయాన్ని అపహరించేసేవు. నీవులేని యీనాజీవితం నిష్ఫలం, నిష్ప్రయోజనం. నువ్వు చూస్తూ నేవున్నావు వొచ్చిందెగ్గర్నుంచే యెలాంటి నిద్రాహారాలో...? ఇకమీద నీయిష్టం ..!"

నీప్రియుడు,

వెంకట్రావు

అనివ్రాసి లలిత పెరట్లో పెందరాళే పువ్వులుకోస్తూ మరీ దెగ్గరికివెళ్ళి...యింకెందుకు చెప్పడం యేంచేసేడో?

వెంటనే తుర్రుమని తూనీగలా యిల్లో కెగిరిపోయేడు తనమేడమీదకి.

ఉత్తరంలో ఒకొక్కమాట చదువుతూంటే ఒకొక్కనిట్టూర్పు విసురుతోంది-- ల....లి...త...!

చేతిలో చామంతిపువ్వులు చతికిలపడ్డాయి నిలువున నేలని.

ఇంట్లో యెవ్వరూలేరు. బహుశః ఎదురింటి బాలసారికెళ్లేరేమో?

ఒక్క ముసలవ్వమాత్రం ఓమూల ముసుగుతో ముఠారిమీద మంత్రాలు మంత్రిస్తోంది.

'పుణ్యకాలం మించిపోయిందీ అంటే ప్రమాదాలు ప్రబల్తాయేమో' అనుకుంటూ గబగబ మేడమెట్లెక్కింది...

'వెంకట్రావు!' అనిపిలుస్తూ.

'ఆఁ' ప్రతిధ్వని.

'చూడు' అని పుస్తెలుచూపింది.

'అయ్యో!'అంటూఅతుకోప్పోయేడు ఆ కుర్చీకి అలాగే.......!!!


## చేతిపనుల
## వర్తక రహస్య బోధిని

సబ్బులు, సెంటులు, పరిమళ తైలములు, బాణసంచ, అత్తరు, పన్నీరు, పిప్పరమెంట్లు, మందులు మొదలగునవి సులభముగా తయారుచేయు పరిక్రమలు 500 గలవు. ధర 1 రూపాయి, పోస్టు ఖర్చులు 5 అణాలు.

### కుట్టుపని స్వబోధిని

కోట్లు, ప్లౌజుర్లు, షర్టులు, జాకెట్లు కత్తిరించి కుట్టు కొత్తపద్ధతులు డ్రాయింగులతో గలదు. స్త్రీలు, పురుషులు, బాలికలు యీ గ్రంథము చూచి సులభముగా నభ్యసించతగినది. ప్రతి దర్జీ వారికిని ముఖ్యముగా చేతిలో వుండవలసిన పుస్తకము. ధర అ. 10.

మహారాజ పుస్తకశాల,

12, అరుణాచల మొదలి వీధి, 18, వీటు, మద్రాసు.